క్లుప్తంగా

పెరిక వసతిగృహం జాయింట్ సెక్రటరీగా యాదయ్య



నల్లగొండ టూటౌన్ : ఖైరతాబాద్‌లోని పెరిక వసతిగృహం జాయింట్ సెక్రటరీగా పట్టణానికి చెందిన మేడిశెట్టి యాదయ్యను నియమిస్తూ పెరిక వసతిగృహం రాష్ట్ర అధ్యక్షుడు దొంగరి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. పెరిక విద్యార్థుల సంక్షేమానికి, విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పెరిక కులం రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ సత్యంకు శుభాకాంక్షలు



సత్యంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మునుగోడు : ఎమ్మెల్యేల కోటా నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను శనివారం కాంగ్రెస్ నాయకులు హైదరబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు పాలకూరి మహేష్‌గౌడ్, పోగుల ప్రకాష్, తిరిపారి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



మాజీ ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

శాలీగౌరారం : మండలంలోని వల్లాల గ్రామ పరిధిలోని జోలంవారిగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జంగిలి మారయ్య, జోలం సత్తయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, నాయకులు భూపతి ఉపేందర్‌గౌడ్, గుండ్లపల్లి రవీందర్, భూపతి వెంకటేశ్వర్లు, గట్టయ్య, నాగయ్య, వీరసోములు, తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళులు



నకిరేకల్ : కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

నకిరేకల్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర, వాణిజ్యశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని, ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, ప్రభుత్వ న్యాయవాది ఓంకార్, అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, హరిత, శ్రీనివాసాచారి, శ్రీనివాస్, శంకర్, శివశంకర్ ఉన్నారు.

చిట్యాల : పట్టణంలో బీఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతిని శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పార్టీ జిల్లా నాయకుడు గ్యార మారయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు అవిరెండి ప్రశాంత్, గాదె ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో బోధనకు తరగతులు



ప్రత్యేక తరగతులను ప్రారంభిస్తున్న ఎంఈఓ

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో వెనకబడిన విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించేందుకుగాను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా విద్యా బోధనకు ప్రత్యేక తరగతులను ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఎంఈఓ పానుగోతు సైదానాయక్ తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో ఏఐ ఆధారిత విద్యాబోధనకు ఎంపికైన మండలంలోని నేరడ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు శనివారం ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. 3వతరగతి నుంచి 5వతరగతి వరకు వెనకబాటుకు గురైన విద్యార్థులకు అభ్యసనాలపై విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వి.నాగరాజు, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జి.రామ్‌మోహన్, కాంప్లెక్ హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు హేమలత, రామలింగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనాలు అందక కార్మికుల అవస్థలు

- మూడు నెలలుగా పెండింగ్‌లో వేతనాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పారిశుద్ధ్య కార్మికులు
- జీతాలు అందించాలని వేడుకోలు



వేతనాలు అందించాలని ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు (ఫైల్)

చండూరు : తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు నేడు అర్థాకలితో అలమటిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ఇంటికి వస్తే ఓ పూట భోజనాన్ని తిప్పలు తప్పడం లేదు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా వారికి ప్రభుత్వం ఇచ్చేది నామ మాత్రం వేతనాలు.. అవి కూడా నెలనెలా సక్రమంగా అందకపోవడంతో తమ పిల్లల చదువులు, రెండు పూటల భోజనానికి బయట అప్పులు చేసి కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్థితులు కనబడుతున్నాయని వాపోతున్నారు. గతంలో ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాల్లో ప్రతి నెల వేతనాలు జమ చేస్తామనే హామీ ఇచ్చి డిసెంబర్ వరకు కొనసాగించారు. జనవరి నుంచి ఆ విధానం నిలిచిపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు.

చండూరు, గట్టుప్పల్ మండలాల్లో 121మంది..

చండూరు మండలం పరిధిలో 19గ్రామపంచాయతీలకు గాను ఆయా గ్రామాల్లో 80మంది కార్మికులు, గట్టుప్పల్ మండలం పరిధిలో 7గ్రామాలకు గాను 41మంది కార్మికులు తమ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలోప్రభుత్వం వారికి మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో పెట్టారు. ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా కొన్ని నెలల పాటు కార్మికులకు వేతనాలు అందించింది. ఇందులో కొన్ని గ్రామాలకు డిసెంబర్ 24వరకు అందజేయగా, మరి కొన్ని గ్రామాల కార్మికులకు నవంబర్ వరకు అందజేసింది. గ్రామపంచాయతీ నిధుల నుంచి చెక్కు ట్రెజరీకి పంపిస్తే అక్కడ ఫ్రీజింగ్‌లో ఉండడంతో వేతనాలు ఎక్కడ నుంచి వచ్చే పరిస్థితి లేదు. దీంతో వేతనాలు అందకపోవడంతో కార్మికులకు పనులు చెప్పడానికి పంచాయతీ కార్యదర్శులు జంకుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతినెలా వేతనాలు సక్రమంగా అందేలా చూడాలని ఆయా గ్రామాల కార్మికులు కోరుతున్నారు.

వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలో పారిశుద్ధ్య పనులు క్రమంతప్పకుండా చేస్తున్నా నెలనెలా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారుతుంది. వచ్చే వేతనం తక్కువ అందులో పెండింగ్ పెడుతుండడంతో కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సి వస్తుంది. అధికారులు తమకు నెలనెలా సక్రమంగా వేతనం అందించేలా చర్యలు తీసుకోని ఆదుకోవాలి.

– సతీష్, కమ్మగూడెం

ప్రతినెలా అందిస్తామన్నారు



ప్రతినెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కొన్ని నెలలు వేశారు. తర్వాత ఖాతాల్లో జమచేయడం లేదు. ప్రభుత్వం కార్మికుల ఇబ్బందులను గుర్తించి ప్రతి నెలా ఖాతాల్లో జమచేయాలి. వేతనాలు పెండింగ్ పెడితే మా పూట గడవడం ఇబ్బందిగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– ఏర్పుల సైదులు, కార్మిక సంఘం మండల అధ్యక్షుడు, గట్టుప్పల్

మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మాధవి

నల్లగొండ : జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తున్నామని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. మహిళా కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీల్లో చోటు కల్పించినట్లు తెలిపారు. మహిళలను రాజకీయంగా చైతన్యం చేసి మెంబర్ షిప్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి శ్రీలతరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జానకి, కందిమల్ల నాగమణిరెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, చింతపల్లి సదాలక్ష్మి, కార్యదర్శి జక్కలి లలిత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, స్వరాజ్యలక్ష్మి, రుద్రమ్మ, నిర్మల, నవనీత, స్వరూపారెడ్డి, లింగమ్మ, కారింగు పల్లవి, లలిత, పందిరి రాధ, పద్మ, పావని, పరమేశ్వరి, రంగమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

నకిరేకల్ : పట్టణంలోని మూసీరోడ్డులో గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో హన్మకొండ శరత్ మ్యాక్సీవిజన్ సూపర్‌స్పెషాలిటి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 17న (సోమవారం) ఉచితంగా కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు వంటల రామలింగయ్య, కార్యదర్శి కందుల సోమయ్య శనివారం తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు కంటి వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు.

17,18తేదీల్లో అంగన్‌వాడీల ధర్నా

నకిరేకల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఈ నెల 17,18 తేదీల్లో నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు పొడిశేటి నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం ధర్నాకు సంబంధించిన నోటీస్‌ను అధికారికి అందజేశారు. ఐసీడీఎస్ నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు, సంఘం ప్రతినిధులు లతిఫా, లలిత, సుభాషిణి ఉన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



ఎండిన వరిపంటలను పరిశీలిస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి, రైతులు

తిప్పర్తి : రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మామిడాల గ్రామంలో బీజేపీ పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఎండిన వరిపంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం డీ–40, ఎల్ –11ల ద్వారా సాగునీరు సకాలంలో ఇవ్వలేదని, ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టారన్నారు. విద్యుత్ సమస్యలను కూడా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నప్పటికీ రైతుల గోసలు పట్టించుకోవడంలేదన్నారు. రాష్ట్రంలో 12లక్షల ఎకరాలలో వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వంగూరి రవి, నాయకులు గుండా నవీన్‌రెడ్డి, సాయన్న, గంగాధర్, శివశంకర్, శివ, వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన

నకిరేకల్ : అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు పట్టణంలో బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, నాయకులు రాచకొండ వెంకన్నగౌడ్, సామ శ్రీనివాస్‌రెడ్డి, తక్కపల్లి ప్రభాకర్‌రావు, యానాల లింగారెడ్డి, సోముల కేశవరాజు, దైద పరమేశం, మల్లయ్య, జంగయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

శ్రీకనకదుర్గ ఆలయ వార్షికోత్సవం



అమ్మవారికి ఒడిబియ్యం పోస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

చిట్యాల : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం గణపతిపూజ, స్వస్తివాచనం, దుర్గాహోమం చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆశీర్వచనాన్ని అందజేశారు. అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బొబ్బలి పాండురెడ్డి–విమల, డాక్టర్ మూడ సుదర్శన్–ఉపేంద్ర, పోలా భాస్కర్–సరోజన, బొబ్బలి శివశంకర్‌రెడ్డి–శ్వేత, మూడ వెంకటాద్రి–రమాదేవి, పోలా నవీన్–సరిత, బొబ్బలి రాంరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు చీర సమర్పించి ఒడి బియ్యంను పోసి పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మారగోని అంజనేయులుగౌడ్, డైరెక్టర్‌లు బుద్ధ విమల, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, లింగయ్య, సాయిలు, నిఖిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి

మర్రిగూడ : రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు రూ.1000కోట్లు కేటాయించాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరుగు నాగరాజుగుప్తా అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



నకిరేకల్ : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు



కేతేపల్లిలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ రాజేంద్రప్రసాద్

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి జన్మదినం సందర్భంగా నకిరేకల్ వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ గుండా నరేందర్, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తెలుకుంట్ల రాజు, ప్రతినిధులు గట్ల బాలాజీ, శ్రీకాకోళ్ల వెంకన్న, బ్రహ్మదేవర వేణు, పాఠశాల హెచ్ఎం నర్సింహ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీపాది నాగేంద్రప్రసాద్, వేణుగోపాల్, రాంరెడ్డి, శోభారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

కేతేపల్లి : మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న 320మంది విద్యార్థులకు శనివారం డీఎస్‌ఆర్(సత్యం) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను ఎంఈఓ రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెరుకు రోషయ్య, ఎ.అనిత, దుబ్బ మధు, దుర్గం సైదులు, యల్లయ్య, దుర్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలి

రామగిరి(నల్లగొండ): ప్రతిఒక్కరూ వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో పరిధిలోని మర్రిగూడ అరోరా లీగల్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. లా ఫ్యాకల్టీ ధనలక్ష్మి మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగేందర్, కళాశాల సిబ్బంది వెంకట్, రాజు, పాష తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

రామగిరి(నల్లగొండ) : ఉపాధిహామీతో నిమిత్తం లేకుండా పనిచేసే ప్రతి కూలికి ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని, ఉపాధిహామీ కోరిన ప్రతిఒక్కరికి జాబ్‌కార్డు ఇచ్చి పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో ఉపాధి కూలీలను పనిప్రదేశంలో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ కూలీలకు బడ్జెట్‌లో రెండున్నర లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం రూ.83వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అనంతరం ఉపాధికూలీల కమిటీ 9మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, కాసర్ల రాజేశ్వరి, వెంకన్న, గుండాల సైదులు, జ్యోతి, ఇందిరమ్మ పాల్గొన్నారు.

శివన్నగూడలో హోలి సంబరాలు

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడలో శనివారం హోలి సంబరాలు ఘనంగా జరుపుకున్నా రు. శుక్రవారం గ్రామంలో శ్రీనీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో యువకులు, పెద్దలు హోలి సంబరాలు నిర్వహించుకున్నారు.

ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ : మండల ఎంఈఓపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలో ఎంఈఓ సంఘం ప్రధాన కార్యదర్శితో ప్రమాణస్వీకారం చేయించడం మంచి పద్ధతి కాదన్నారు. సంఘం సభ్యుడిగా కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు కాని ఇలా పదవిని దుర్వినియోగం చేయకూడదన్నారు. కార్యక్రమంలో కోట్ల యాదగిరి, యాదయ్య, నారాయణ, ఆనంద్ బాబు, శ్రీనివాస్‌రావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల

నకిరేకల్ : ప్రజలు ప్రతిరోజు ఎన్నో రకాలుగా మోసపోతున్నారని, ఈ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తాటికల్ గ్రామంలో శనివారం న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. చక్కెరలో యూరియా కలపడం, బంగారంలో పాలిష్‌కు కెమికల్స్ కలిపి కొంత బంగారం కరిగించడం, తూనికలు కొలతల్లో మోసం చేయడం కెమికల్స్ వేయడం, బ్రాండెట్ డబ్బాలలో నకిలీ చాపత్త అమ్మడం వంటి జరుగుతున్నాయన్నారు. ఒక కేసులో బస్సు డోర్ మేకుతగిలి చీర చిరిగిపోతే ఆర్టీసీ వారి నుంచి మహిళ కేసు వేసి నష్టపరిహారం పొందినట్లు గుర్తుచేశారు. బాల్య వివాహాలు, సీనియర్ సిటిజన్ యాక్ట్, సైబర్ క్రైమ్స్, మోటార్ డ్రైవింగ్ యాక్ట్‌పై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కొండ యాదగిరి, విజయకుమార్, నాగరాజు, మంగ సైదులు, వెంకన్న, సుజాత, పారా లీగల్ వలంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి



అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

కేతేపల్లి : పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలో రెవెన్యూ సమస్యలు, ధరణి పనితీరు, రేషన్‌కార్డుల జారీ కోసం వచ్చిన దరఖాస్తులపై అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దని ఆదేశించారు. ఎలాంటి సమస్య లేకుండా పదేపదే సమర్పించే బోగస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి మరోసారి దరఖాస్తు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, డీటీ సత్తార్, ఆర్‌ఐలు రాంచంద్రయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



చిట్యాల : ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చిట్యాల : గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామస్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మంతు, వీరమళ్ల వెంకటేశ్వర్లు, దేశపాక ఐలయ్య, రుద్రారపు పార్వతమ్మ, జయమ్మ, చంద్రయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

కేతేపల్లి : గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు విమర్శించారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం చేపట్టిన పోరుబాటకు ప్రజలంతా మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, పి.లింగయ్య, మన్యందుర్గ, బట్టు సత్తయ్య, భగవంతరెడ్డి, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వినతి

మర్రిగూడ : మండలంలోని పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం మండలంలోని ఇందుర్తి గ్రామంలో పేదలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ బక్కా శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాలు అందించడంతో పాటు ఇళ్లు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాయకులు నీలకంఠం రాములు, రామలింగాచారి, దామెర లక్ష్మి, రాఘవేంద్ర, యాదగిరిరెడ్డి, గిరి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ గిరి

నల్లగొండ : విశ్వకర్మ స్వర్ణకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రాచకొండగిరి అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్ణకార సంఘం నాయకుడు దాసోజు శ్రవణ్‌కుమార్‌కు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఇవ్వడం అభినందనీయమన్నారు. సమావేశంలో ఇనుగుర్తి గోపి, రాష్ట్ర కోశాధికారి గొట్టిముక్కుల చంద్రశేఖర్, కొల్లోజు సత్యనారాయణ, కన్నెకంటి సత్యం, కటకం రమేష్, గౌరవ అధ్యక్షుడు కూరెల్ల మదనాచారి, జిల్లెపల్లి విజయకుమార్, కృష్ణకుమార్, కూరెల్ల వెంకటేశ్వర్లు, మహేశ్వరం బ్రాహ్మాచారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి



పాడి రైతులకు రుణాల మంజూరు పత్రాలు అందజేస్తున్న జీవీ రమేష్

మునుగోడు : గ్రామాల్లోని పాడి రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జీవీ రమేష్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని టీజీబీ బ్యాంక్‌లో 10మంది పాడి రైతులకు కిసాన్ క్రెడిట్‌కార్డు రుణాల మంజూరు పత్రాలను అందజేసి ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాడి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు వివిధ రకాల సబ్సిడీ రుణాలు అందిస్తుందన్నారు. రైతులు బ్యాంకుల ద్వారా ఆ రుణాలను తీసుకొని వాయిదాల రూపంలో చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆర్‌ఎం బి.విజయభాస్కర్, ఎల్‌డీఎం శ్రామిక్, మునుగోడు బ్రాంచ్ మేనేజర్ ఉదయ కుమార్‌రావు, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

నల్లగొండ టౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు అధిక నిధులు కేటాయించాలని, బీసీలకు అన్యాయం చేస్తే సహించేదిలేదని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టికలు దీపేందర్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశంలో బీసీ అభివృద్ధికి బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీ సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ.20వేల కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలో రాకముందు కామారెడ్డి సభలో చేసిన డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నాగరాజు, సాయిరాం, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలని వినతి

నల్లగొండ అగ్రికల్చర్ : జిల్లా వ్యాప్తంగా వరి, మిర్చి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం నాయకులు శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర సంఘం నాయకుడు బండి శ్రీశైలం మాట్లాడారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో మునుగోడు, దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో రైతులు సాగు చేసిన వరి, మిర్చిపంటలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు. అధికారులు గ్రామాల్లో సర్వే చేసి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వీరెల్లి వెంకటేశ్వర్లు, అయితరాజు నరసింహ, పాల్వాయి రాంరెడ్డి, సాగర్ల మల్లేష్, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ వసతిగృహాల్లో వైద్యశిబిరం

నల్లగొండ : పట్టణంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతిగృహాలు ఏ, బీలలో శనివారం వైద్యశిబిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు కుష్టువ్యాధి, చర్మ వ్యాధులు, కమ్యూనికల్, నాన్ కమ్యూనికల్ వ్యాధులకు సంబంధించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారికి వైద్యపరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ భరత్, డాక్టర్ బాలు, సంజీవయ్య, వసతిగృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.రణదివే, ఏ.సత్యనారాయణ పాల్గొన్నారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో శ్రీభూనీళా గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణం కనులపండువగా చేపట్టారు. ఈ కల్యాణం యాదగిరిగుట్ట విశ్రాంతి ప్రధాన అర్చకుడు కారంపూడి లక్ష్మీనర్సింహాస్వామి, దేవాలయ ప్రధాన అర్చకుడు కాంపూడి చెన్నకృష్ణచార్యులు వేదమంత్రోత్సవాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ దాత కసిరెడ్డి సుదర్శన్‌రెడ్డి–జయమ్మ దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కసిరెడ్డి దేవేందర్‌రెడ్డి, మిట్ట శేఖర్‌రెడ్డి, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.